




# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 30 | అక్టోబర్ | 2023 | పేజీలు:9


- గోదావరి జలాలతో లక్ష30 వేల ఎకరాలకు పెరిగిన సాగు విస్తీర్ణం
- ధరణితో భూ సమస్యలకు చరమగీతం
- గాదరిని ఆదరిస్తే నియోజకవర్గంలో అందరికీ దళిత బంధు
- 9 సంవత్సరాల్లో తుంగతుర్తి ప్రాంతం అనూహ్య అభివృద్ధి
- రైతు బంధును విమర్శిస్తున్న ఉత్తమ్
- నాడు హత్యా రాజకీయలతో అట్టుడికిన నేల ప్రశాంతతకు నిలయంగా మారింది
- ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్


# పోరాడి... అభివృద్ధికి బాట...

**సూర్యాపేట ప్రతినిధి/తిరుమలగిరి అక్టోబర్ 29, (మనం న్యూస్)**

దశాబ్దాలుగా ఎడారిగా మారిన తుంగతుర్తి గడ్డ నేడు కాళ్లేశ్వర జలాలతో లక్ష 30 వేల ఎకరాల సాగు విస్తీర్ణం చేస్తుందంటే దానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కట్టిన కాళ్లేశ్వరం ప్రాజెక్టు మాత్రమేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత సమైక్య పాలనల్లో తుంగతుర్తి నియోజకవర్గం హత్యా రాజకీయాలతో అట్టుడుకిందన్నారు. అలాంటి ఈ గడ్డ నేడు ధన రాశులతో కళకళలాడుతోందన్నారు. ఎంతో



చరిత్ర గల పోరాటాల గడ్డ ఈ ప్రాంతం అభివృద్ధితో పరుగులు పెడుతోందని దీనికి స్థానిక ఎమేల్యే గాదరి కిశోర్ తనతో కొట్లాడి మరి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చి సమగ్రాభివృద్ధి చేసుకున్నాడని కొనియాడారు. 2001 నుండి నా వెంట ఉద్యమం చేసి ఎన్నో కేసులను ఎదుర్కొన్న కిశోర్ చివరకు జైలు జీవితం కూడా గడిపార న్నారు. అలాంటి గాదరి కిశోర్‌ను తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలు రెండు పర్యాయాలు గెలిపించుకొని 9 సంవత్సరాల్లో ఈ ప్రాంత అభివృద్ధి చేసుకొని నియోజకవ ర్గ రూపు రేఖలే మార్చారని పేర్కొన్నారు. అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యంగా దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ తిరుమలగిరిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా **మిగతా 2లో...**



## ఘాటెక్కిన ఉల్లిగడ్డల ధరలు

- కిలో తెల్ల ఉల్లిగడ్డ 80 రూపాయలు, ఎర్ర ఉల్లిగడ్డ 60 రూపాయల కిలో
- బహిరంగ మార్కెట్లో మరింతగా ధరలు పెరిగే అవకాశం
- ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు

**నల్గొండ అక్టోబర్ 29 (మనం ప్రతినిధి):** ఉల్లిగడ్డల ధరలకు రెక్కలు వచ్చాయి. మళ్లీ ఈ సంవత్సరం ధరలు పెరిగి ఉల్లిగడ్డలకు ఘాటు అధికమైనది. బహిరంగ మార్కెట్లో ధరలు పెరగడంతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు ఉల్లిగడ్డలు కొనడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రెండు నెలల నుండి ఉల్లిగడ్డ ధరలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఉల్లిగడ్డ ధరలు పెరగడం వల్ల వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ప్రజలు కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయి. ఉల్లిగడ్డలనేవి ప్రస్తుతం పేదోడి వస్తువు లాగా, నిత్యవసర వస్తువు లాగా ఉపయోగ పడుతున్నాయి. ప్రస్తుతం ప్రతికూరా లోనూ ఉల్లిగడ్డ వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొద్ది నెలల క్రితం కూడా ఉల్లిగడ్డ ధరలు ఆకాశాన్ని తాగడంతో అందరూ కూడా ఇబ్బంది పడ్డారు. తర్వాత మెల్లిగా సాధారణ స్థాయికి చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రెండు నెలల కీతం టమాటా ధరలు **2లో..**

## బుద్ధవనంలో ఘనంగా బుద్ధ ధాతువుల ప్రతిష్టాపన

- ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య

**నాగార్జునసాగర్, అక్టోబర్, 29 మనం న్యూస్:** తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధ వనంలో పూజ్య బిక్షువు డాక్టర్ అజాన్ విసియన్ నేతృత్వంలో బుద్ధుని పరమ పవిత్రమైన దాతువుల ప్రతిష్టాపన ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ముంబైకి చెందిన బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్, ఇండోనేషియా కు చెందిన బున్టారియా టిగ్రీస్, శీలా కుమార కోసన్, మిలి యాన్ చంద్ర యానిలిం ల ద్వారా సేకరించిన బుద్ధుని మరియు 8 మంది అరహతుల దాతువులను ప్రత్యేకంగా అలంకరించిన పగోడాలో బుద్ధవనం ఎంట్రెన్స్ ప్లాజా వద్ద మల్లేపల్లి లక్ష్మయ్యకు అందించారు. మేళతాళాలతో కోలాటాలతో బౌద్ధ భిక్షువులు ముందుకు సాగగా ఊరేగింపుతో బుద్ధ ధాతువులను మహా స్తూపం అంతర్భాగం లోని మహాయాన బౌద్ధ సంప్రదాయం ప్రకారం దాతు పూజ, బౌద్ధ ప్రార్ధనలతో ఆనంద ఉత్సవాలతో



ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు..బుద్ధ ధాతువు ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బుద్ధునికి చెందిన ఆరు శారీరక ధాతువులతో పాటు గౌతమ బుద్ధుని అనుచరులైన సారీ పుత్ర, మొగ్గలాన, శివాలీ, అనిరుద్ధ, బకుల, ఉపాలి, ఆనంద మరియు మయ న్మార్ చెందిన దగోన్ అనే అరహతుల దాతువులను కూడా నిక్షిప్తం చేయడం జరిగిందన్నారు. అత్యంత బౌద్ధ భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ ప్రతిష్ట ఉత్సవంలో బాలీవుడ్ నటుడు జగన్ మాలిక్ ,ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజశేఖర టంద్రు, నల్లగొండ **2లో..**

c m y k

## దాన్‌సింగ్ నాయక్, జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం అక్టోబర్ 29 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండల సీనియర్ టిఆర్ఎస్/బిఆర్ఎస్ నాయకులు జిల్లా రైతు సంఘం సమన్వయ సమితి డైరెక్టర్ మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ధనావత్ దన్ సింగ్ నాయక్, ఈరోజు టిఆర్ఎస్/బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శ్రీ కుందూరు జానారెడ్డి సమక్షంలో హైదరాబాద్ లో తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన్నారు. వీరితోపాటు త్రిపురారం మండల టిఆర్ఎస్/బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ధనావత్ రవి నాయక్ ,మండల నాయకులు ధనావత్ మధుబాబు,టిఆర్ఎస్/బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చరణ్ సింగ్,వార్డ్ మెంబర్ భీమ నాయక్ ,వార్డ్ మెంబర్ వెంకట్రా రాం నాయక్,రాకేష్ తదితరులు టిఆర్ఎస్/ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ ,త్రిపురారం మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, మాటూరు సర్పంచ్ పాండు నాయక్,డొంకతండా సర్పంచ్ కిషన్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్రా రాం నాయక్ ,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బడాయిగడ్డ ధనావత్ సైదా నాయక్ ,యువ నాయకులు బాలాజీ నాయక్ ,ఫకీరా నాయక్ పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం



**చిట్యాల, అక్టోబర్ 29(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ అల్యసం అయినప్పటికి ఇంత ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి నా నమస్కారాలు. నేను 2014 లో గెలిచిన తర్వాత ధర్మారెడ్డి కాలువకు 285 కోట్లు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించానని, పార్టీ మారిన ఎమ్మెల్యే తన స్వంత లాభం చేందాడు తప్ప మీకు చేసింది ఏమిలేదు అని, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను కచ్చితంగా అమలు చేస్తాం అని. ఇచ్చిన తెలంగాణలో ఆత్మహత్యలు తప్ప అభివృద్ధి లేదు అని. విడతల వారిగా పెంచే కేసిఆర్ ను నమ్ముదామా - ఒక్కసారి పెంచే సోనియా గాంధీ ని నముదామా అని, ఆనాడు రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు ఓకెసారి లక్ష రూపాయల మాపి చేశారు. కానీ ఇప్పుడు చేశే మాఫీ కనీసం వడ్డీలకు కూడ సరిపోవడ్డం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇక్కడ గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి పోయాడే తప్ప చేసింది ఏమి లేదు.ధర్మా రెడి కాలువ ద్వారా నీళ్లు తెచ్చి మీ కాలు కడిగే భాద్యత నాది అని అన్నారు. కావున మీ అందరూ చెయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి అని, ఈ గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాద్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోరాడి... అభివృద్ధికి బాట...

(మొదటి పేజీ తరువాయి)

ఈ సారి ఈ ప్రాంత ప్రజలు మళ్లీ గాదరి కిశోర్‌ని ఆశీర్వదించి హాట్రిక్ విజయం అందిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న మొత్తం దళిత కుటుంబాలకు ఈ పథకాన్ని అందిస్తామని ప్రత్యేకంగా హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలు వలసలు వెళ్లి బతుకీడ్చిన రోజులు నేను చూశానని ఇప్పుడు మాత్రం పూర్తిగా మారిపోయి అన్నదాతలు రెండు పంటలు పండించి ఆర్థికంగా నిలదొక్కుకోవడం చూసి ఎంతో సంతోషంగా ఉందన్నారు. పంట పెట్టుబడి సాయం అందిస్తామంటే కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యతిరేకించడం కాంగ్రెస్ దొంగనీతికి నిదర్శన మన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరిని తీసేస్తామని అంటున్నారని ధరణి తీసేస్తే రైతుబంధు దాన్ని అమ్ముకున్న డబ్బులు రైతుల ఖాతాలో రావని చెప్పారు. రైతుబంధు, బీమా కావాలంటే టిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. తుంగతుర్థి ప్రాంతం కక్షలతో కారుణ్యలతో ఎక్కడ చూసినా కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీలో కొట్లాటలతో స్థూపాలు వెలిచేయని ఇప్పుడు గోదావరి జలాలతో చెరువులు నిండి పచ్చని పొలాలతో కలకలలాడుతున్నాయని చెప్పారు. పొలాలల్లో ఛత్తీష్ ఘడ్ రాష్టంనుండి వ్యవసాయ కూలీలు వచ్చి నాట్లు వేసి పోతున్నారని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా పంట పెట్టుబడికి ఎకరానికి సంవత్సరానికి రైతుబంధు 10 వేలు ఇస్తున్నామని, రైతుభీమా5 లక్షలు అమలుచేస్తున్నామని ఈ ఈ పథకం దేశానికే తలమానికమని అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి తెలంగాణ కొచ్చి రోజుకు ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ఇక్కడ రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్నామనేది మరిచిపోయి మాట్లాడుతున్నారని చెప్పారు. కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ వచ్చాడో కె సి ఆర్ చచ్చుడో అని నినాదంతో బయలుదేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. తుంగతుర్తిలో 55 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని కిషోర్ పట్టుబట్టి తెచ్చుకున్నాడని చెప్పారు. మోత్కూరు మండలంలో పునాది కలికాలం వెడల్పు చేస్తున్నామని భువనగిరి వద్ద ఏర్పాటు చేస్తున్న దేవాదుల ప్రాజెక్టు పనులతో అనుసంధానం చేస్తామని, తిరుమలగిరి మండలంలోని కొన్ని గ్రామాల చెరువులు నింపడానికి దేవాదుల ప్రాజెక్టు నుండి అందిస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లను 3000 చేసుకుని విడుదలవారీగా 5వేల వరకు పెంచుకుందామని చెప్పారు. 70 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ వాళ్ళు ఇప్పుడు చేస్తా అంటున్నారు. అప్పుడు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వస్తే రాష్ట్రాన్ని ఆగం చేస్తారని చెప్పారు. తాము గిరిజన తండాలను గ్రామ పంచాయితీలు చేశామని, చేతివృత్తి దారులకు ఆర్థిక సాయం అందిస్తూ అందరిని కడుపులు పెట్టుకున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన గాదరి కిషోర్ కుమార్ జైలు కు కూడా వెళ్లాడని మూడవ సారి ఆశీర్వదించి లక్ష మెజారితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు,ఆయిల్ఫేడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కాసోజు శంకరమ్మ,చెరుకు సుధాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్,ఎంపి పి జడ్పిటిసి దూపటి అంజలి, పాలెపు చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎస్.రఘునందన్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి,శోభన్ బాబు,నాగారం మండధ్యక్షులు ఉప్పలయ్య వివిధ మండలాల టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# ఘాటెక్కిన ఉల్లిగడ్డల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఆకాశాన్ని అంటాయి అవి తగుముఖం పట్టే లోపు ఉల్లిగడ్డల ధరలు పెరిగాయి. నల్గొండ జిల్లాలోని నల్గొండలోని నెహ్రూగంజ్, మీర్యాలగూడలోని ప్రధాన మార్కెట్లో, దేవరకొండ పట్టణంలోని ప్రధాన మార్కెట్లో ఉల్లిగడ్డలు ఎప్పుడూ హోల్సేల్ గా అమ్ముతూ ఉంటారు. కానీ ప్రస్తుత సీజన్ లో మాత్రం ఉల్లిగడ్డలు హోల్సేల్ లో కూడా కొనే పరిస్థితి లేదు. నల్గొండలోని నెహ్రూ గంజిలో ఉల్లిగడ్డల వ్యాపారం చేసే వ్యాపారులు కొంతమంది తమ వ్యాపారాన్ని మానుకున్నారు. లాభాలు లేకపోవడం వల్లే ధరలు పెట్టడం వల్లే తాము ఈ వ్యాపారాన్ని మానుకున్నామని వారు వాపోయారు.

**కిలో తెల్ల ఉల్లిగడ్డ 80 రూపాయలు, ఎర్ర ఉల్లిగడ్డ 60 రూపాయలు**

ప్రస్తుతం మార్కెట్లో ఉల్లిగడ్డల ధర విపరీతంగా ఉంది. హోల్సేల్ లో తెల్ల ఉల్లిగడ్డ కిలో 80 రూపాయలు ఉన్నది రిటైల్‌గా 85 రూపాయల నుండి 90 రూపాయల వరకు అమ్ముతున్నారు. మార్కెట్లో హోల్సేల్ ఎర్రఉల్లి గడ్డ ధర కిలోకు 60 రూపాయలు ఉన్నది... రిటైల్‌గా 65 నుండి 70 రూపాయల వరకు అమ్ముతున్నారు. ప్రస్తుతం సామాన్య ప్రజలు ఉల్లిగడ్డ కొనాలంటేనే కళ్ళలో నీరు వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇళ్లల్లో కూడా ఉల్లిగడ్డ కూరలో వేయాలంటే ఒకటి కోయాల రెండు కోయాల అని ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉల్లిగడ్డ ధరలను చూసి కొనాలంటే భయపడుతున్నారు సామాన్య జనం.. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు పెరగడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న పేద మొదటి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి వేరే రాష్ట్రాల నుండి ఉల్లిగడ్డను దిగుమతి చేసుకొని ఉల్లిగడ్డ రేటును తగ్గించి వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

**ప్రతికూల పరిస్థితులే కారణమా?**

ఖరీఫ్ సీజన్లో ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగా ఉల్లిగడ్డ సాగు ఆలస్యమైందని, దీంతో పంట ఆలస్యంగా చేతికి వచ్చిందని వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. భారతదేశంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో అధికంగా ఉల్లిగడ్డను సాగు చేస్తారు. ఈ సంవత్సరం ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు ఉండడంతో ఉల్లిగడ్డ సాగు చాలా తక్కువగా చేశారు. దీనికి తోడు దిగుబడి కూడా చాలా తక్కువగా వచ్చింది. ఖరీఫ్ పంట ఇప్పటికే మార్కెట్ కు చేరాల్సి ఉండగాఇంకా రాలేదు. మరోవైపు నిలువచేసిన రవి నిల్వలు కూడా ఖాళీ అవుతున్నాయి. ఫలితంగా అటు హోల్సేల్ మార్కెట్ లోను ఇటు రిటైల్ మార్కెట్ లోను ఉల్లిగడ్డల ధరలు పెరిగాయి. ఉల్లిగడ్డలను రెట్టింపు పరిమాణంలో నిలువ చేసామని ఈ సంవత్సరం అందరికీ తక్కువ ధరకే ఉల్లిగడ్డలు అందులో అందుబాటులోకి వస్తాయని పౌరసరఫరాల శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. 2023 24 ఆర్థిక సంవత్సరంలో ఎన్సిసిఎఫ్ నాపే నాపేడ్ ద్వారా వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐదు లక్షల టన్నుల ఉల్లిగడ్డలను నిలువచేసింది.రాబోయే రోజుల్లో మరో రెండు లక్షల టన్నుల ఉల్లిగడ్డలను సేకరించాలని ప్రణాళిక రూపొందిస్తుంది. ఏది ఏమైనా ఉల్లిగడ్డ ధరలు తగ్గించి సామాన్య మొదటి తరగతి పేద ప్రజలకు అందుబాటులో కీ తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



### – ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు గురవయ్యగౌడ్

**హుజూర్‌నగర్,అక్టోబర్29,మనంన్యూస్:** పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం ఐఎన్‌టీయూసీ అనుబంధ పెట్టివిండర్స్, రెడిమెడ్ చిరువ్యాపారుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణలో అధికారంలో ఉన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందడం లేదన్నారు. గృహలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు పథకాలలో లబ్దిదారులను గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన బీఆర్ఎస్ నాయకులకే అందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు షేక్. జాన్‌సైదా, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, లలిత, అజయ్‌కుమార్, అబుదాబీ, నాగమణి, సంజయ్, ఆరవింద్, రఫీ, మహవీర్, కృష్ణవేణి పాల్గొన్నారు.

## బుద్ధవనంలో ఘనంగా బుద్ధ ధాతువుల ప్రతిష్ఠాపన

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ కర్ణన్, మహా బోధి బుద్ధ విహారకు చెందిన సంఘ పాల బిక్కు, ఇండోనేషియాకు చెందిన డిప్రిబాయ్, ఎడిజహాన్, ఐరవెంటో హర్ట్ టూ, శ్రీమతులు యూనిలిం, మిలియానియా చంద్ర, ఎలైన్ ఓయూ, ఇంగ్రిడ సేటియాడి, లిడియా సూపర్మన్, లెన్ని, మొనీహు, టాన్జాయిఒంగ్, విన్నా చంద్ర, దన్ కాంగ్వా, జర్మనీకి చెందిన వాలంటీన్లే, మైంపులే, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, కేకే రాజా, కొండా లక్ష్మీకాంతరెడ్డి, సబ్బతి విష్ణుమూర్తి, భారతీయ బౌద్ధ సంఘం అధ్యక్షులు పరంధాములు, విజయవాడ బుద్ధ విహార కార్యదర్శి శుభాకార్ మేడసాని, బుద్ధవనం ఓఎస్డి సుధన్ రెడ్డి, శ్యాంసుందర్రావు , డిఈలు దామోదర్ రెడ్డి, ,శ్రీనివాస్ రెడ్డి , ఏఈ నాజీజ్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**– నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్‌లో భారీ చేరికలు**

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**





**హుజూర్‌నగర్/పాలకీడు,అక్టోబర్29,మనంన్యూస్:** ఎన్నికల తేది దగ్గర పడుతున్న సమయంలో నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు వలసలు కడుతున్నారన్నారు. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, సర్పంచ్ పల్లె నాగిరెడ్డి, కర్న రాంమోహన్‌రెడ్డి, సాముల ఉపేందర్‌రెడ్డి, ద్వారిష్‌రెడ్డి, పల్లె నరేష్‌రెడ్డి, అంబటి శివారెడ్డిలు వారి అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. కాంగ్రెస్ పార్టీని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాలకీడు/నేరేడుచర్లలో...**పాలకీడు మండలం చెర్వుతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు అజ్మీరా దేవోజీ, బానోత్ రాంబాబు నాయక్‌ల ఆధ్వర్యంలో 50కుటుంబాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో చేరారు. నేరేడుచర్ల మండలం మలిదశ ఉద్యమకారుడు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి వారి అనుచరులు శ్రీనునాయక్, జాన్‌పహాడ్ కొత్తతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**గరిడేపల్లిలో....** గరిడేపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ కృష్ణనాయక్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం మళ్ళీ బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.

## కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై చేరికలు



**పాలకీడు,అక్టోబర్29, మనంన్యూస్:** పాలకీడు మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై చెర్వుతండా సర్పంచ్ దేవి కృష్ణనాయక్, సజ్జాపురం సర్పంచ్ నర్సింహ, జాన్‌పహాడ్ ఎంపీటీసీ విజయవెంకట్ నాయక్‌లు ఆదివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగ్గా పోటి చేస్తున్నానని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను అన్ని గ్రామాల్లో ప్రతి గడపకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బుజ్జిమోతీలాల్‌నాయక్, ఎంపీపీ గోపాల్‌నాయక్, ముఖ్యనాయకులు జితేందర్‌రెడ్డి, మోతీలాల్‌నాయక్, నాగరాజు, శైనవలి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా



**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్,అక్టోబర్29,మనంన్యూస్:** తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులకు ఎల్లవేళల అండగా ఉంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి పంక్షన్‌హాల్‌లో ఆదివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హజరైనారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.4వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశానని నిత్యం ప్రజల మధ్య ఉంటూ అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా చూశానన్నారు.

తెలంగాణ ఉద్యమంలో అండగా ఉన్న ఉద్యమనాయ కులంతా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలిపించు కునేందుకు కృషి చేయాలని తొలిమలిదశ ఉద్యమకారులకు ఎల్లవేళల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు చిలకరాజు అజయ్‌కువూర్, బానోత్ నగేష్‌రాథోడ్, దొడ్డా నర్సింహరావు, చెవుల కవిత, కేఎల్ఎన్‌రావు, ఉమకాంత్, శంభిరెడ్డి, వేములూరి రంగాచారి, హరిలక్ష్మణ్ కుమార్, పానుగంటి వెంకన్న, మెండెం పెద్దలక్ష్మి నర్సయ్య, రామనర్సమ్మ, ప్రతికంతం భారతి, పచ్చిపాల ఉపేందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

**– సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్**



**హుజూర్‌నగర్,అక్టోబర్29,మనంన్యూస్:**కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2018ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలను మోసగించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కమిటీ సభ్యులు తంగెళ్ళ వెంకటచంద్ర, లక్ష్మీనర్సింహ, నర్సింహచారి, శేషగిరిరావు, నారాయణరెడ్డి, గోపరాజు, శశికళ, పూర్ణవతి, సంజీవ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, చిట్యామ్మ, కుమార్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, గోపాలరావు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయులు గౌడును కలిసిన కుంభం



**వలిగొండ అక్టోబర్ 29 మనం న్యూస్:** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడును ఆదివారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ నల్గొండ ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు




**నల్గొండ అక్టోబర్ 29 (మనం న్యూస్):** నల్గొండ మండలము లోని దండంపల్లి గ్రామము లోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి శ్రీమతి దీప్తి గారు మాట్లాడుత హక్కు లేదా అధికారం (%=అస్త్రష్ట్ర%) ప్రజలకు వివిధ స్థాయిలలో ఇవ్వబడిన అంశాల అని వీటిని సత్యం , న్యాయం ,ధర్మం, హక్కు, స్వత్వం , తిన్నని, సరళమైన, ఒప్పైన, తగిన, మంచి, సరియైన, న్యాయమైన, యుక్తమైన, అర్హమైన విశేషణాలుగా నిర్వహించుకోవచ్చునని సామాజిక పరంగా కొన్ని హక్కులకు రాజ్యాంగ పరమైన రక్షణ అని అన్నారు. విద్యార్థులకు విద్యాహక్కు చట్టం, ర్యాగింగ్, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రమేష్ రెడ్డి గారు, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, అక్టోబర్ 29(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ కేంద్రంలోని బిఎన్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన 8వ వార్డు కౌన్సిలర్ జిట్ట పద్మ బొందయ్య కుమార్తె వివాహ వేడుకకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన చిర్రబోయిన యాదయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్, అక్టోబర్29, మనంన్యూస్:** పట్టణంలో డయాలసిస్ పేషెంట్‌కు ఎ-పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా ఆదివారం దగ్గుపాటి సుశీల రాజారత్నం(డిఎస్ఆర్) ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావుకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ నాగేంద్రబాబుతో మాట్లాడి హస్పిటల్ వద్దకు పంపి ఎ-పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు డి. నాగేంద్ర బాబును అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు వ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## సందే అడవయ్య మృతి బాధాకరం

### – మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



**చింతపల్లి అక్టోబర్ 29(మనం న్యూస్):** చింతపల్లి మండలం,తీదేడు గ్రామానికి చెందిన సందే ఆడవయ్య మృతి చెందారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన సందే అడవయ్య మృతి బాధాకరమని తీదేడు గ్రామ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి అన్నారు. ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి మృతుని కుమారుడు సందే రాజయ్యకి 5000 రూపాయలను దహనసంస్కా రాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ.... కార్యకర్తల కుటుంబాలకు కానీ గ్రామ ప్రజలకు ఎల్లపుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. అయన వెంట మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు సందే లక్ష్మయ్య, చింతకుంట్ల మమతరాకేష్, బాలాగోని శ్రీను, వీరమళ్ళ యాదయ్య, కాటేపాక వెంకటయ్య,పల్లెటి నర్సింహా,సాయిలు,సందే పెద్ద వెంకటయ్య, సందే నగేష్, బిక్షపతి,గంటెల చిన్న లక్ష్మయ్య, శ్రీశైలం,గోసంగి శివ,సందే వెంకటయ్య, సాయి, వంశీ తదితరులున్నారు.

## మాలా మహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం



**మునుగోడు అక్టోబర్ 29(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదివారం నాడు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిది గా జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత బహుజనులను మోసం చేసిన రెడ్డి నాయకులు రాజకీయ అగ్ర కులాల పెత్తందారులు మునుగోడు నియోజకవర్గన్ని పాలిస్తున్నారు, ప్రజలు ఎంతో అభిమానంతో ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని తుంగలో తొక్కారు. నియోజకవర్గ పరంగా వందమంది పైచిలుకు దళిత బహుజన బిడ్డలను అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో మేము నిలబెడతా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి, నియోజక వర్గం మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి, చండూరు అధ్యక్షులు మేడిపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకుల లింగస్వామి, బెల్లం శివరాజ్, బేరి రవీందర్, సంకు యాదగిరి, వడ్డేపల్లి శంకర్, బేరి వెంకన్న, బోల్లు శ్రీను, రెడ్డిమల్ల వెంకటేష్, మనోజ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**దామరచర్ల అక్టోబర్ 29(మనం న్యూస్)** యువనేత శ్రీ నల్లమోతు సిద్దార్థ గారిపై ఉన్న ఎనలేని అభిమానం, ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు గారి పై ఉన్న ప్రగాఢ విశ్వాసం ఫలితంగా బీఆర్ఎస్ లో ఊపందుకున్న వరుస చేరికలు.... క్యాడర్, సరైన లీడర్ లేక విచక్షణ కొలోతున్న రాజకీయ ప్రత్యర్థులు.....ఇప్పటికే మిర్యాలగూడ పట్టణం సహా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ క్యాడర్ ఖాళీ...అసెంబ్లీ ఎన్నికలకు ముందే తమ ఓటమిని మదిలో అంగీకరిస్తూనే పైకి మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న స్థానిక నేతలు.... ఎన్బీఆర్‌తో పోటీ కత్తి మీద సాము లాంటిదే.....అసెంబ్లీ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్బీఆర్ కు గెలుపు నల్లేరు మీద నడకే.... భారీ మెజారిటే మా లక్ష్యం.....ఎన్బీఆర్ హ్యాట్రిక్ పక్కా..... జై తెలంగాణ....జై కేసీఆర్....జయహో రామన్న....జై చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్న.....

# నల్లగొండ ఎమ్మెల్యేగా బరిలో కనబోయిన రమణ ముదిరాజ్

**నల్గొండ ,అక్టోబర్ 29 (మనం న్యూస్):** నల్లగొండ పట్టణ కేంద్రం రామగిరిలో మూడు మండలాల నుండి వచ్చిన తన ముఖ్య అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో లోకనబోయిన రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు నల్లగొండ ఎమ్మెల్యే పదవి కలగానే మిగిలపోతోందని దశాబ్దాలుగా అవకాశం దక్కడం లేదని నియోజకవర్గంలో బీసీ ఓటర్లు 90.000 వేలున్నారని, దళితులది 60,000 వేల ఓటు బ్యాంకనీ, ఎస్టీ మైనారిటీలతో కలిపి బహుజనులు నల్లగొండ నియోజకవర్గంలో శాసించే స్థాయిలో ఉంటూ తాము ఏ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు, ప్రధాన పార్టీలు ప్రతి యేటాలి లిఅగ్రకులస్తులకే ఎమ్మెల్యే టికెట్స్ కేటాయించి బడుగు బలహీన వర్గాలకు



మొండి చేయి చూపిస్తూ మన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల ఓట్లను దండుకోని మన మీదనే పెత్తనం చెలాయిస్తూ మనల్ని అనగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ సహించలేక తాను ఎమ్మెల్యేగా పోటి చేయదలచుకోని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ని కలసి పూర్తి విషయాలు చర్చించగా వారు ముదిరాజ్ ల మద్దతు పార్టీకి అవసరమని రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవుతుందన్న ఆలోచనతో తనకు హామీ ఇస్తూ నియోజవర్గంలో ప్రచారం చేసుకోవాల్సిందిగా చెప్పారన్నారు, ఈ సందర్భంగా వారికి ముదిరాజ్‌ల తరఫున ధన్య వాదాలు తెలుపుతున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కనగల్ మండలము నుండి బొమ్మరబోయిన చంద్రబాబు, పర్శనబోయిన శివ, జిట్టబోయిన రమేశ్,బొమ్మకంటి లింగ స్వామి, కొంక వెంకన్న,దోటి గంగ రాజు, తులసి కుమార్, బండమీది నాగ మోహన్, రాము, ఓర్సు రాకేశ్, తిప్పర్తి మండలము నుండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి, మల్లయ్య,వెంకన్న, నల్లగొండ నుండీ సింగారం మల్లయ్య, రమేష్, మర్రి భరత్, అకిటీ శివ, బోళ్ళ శ్రీను,కృష్ణయ్య , పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చెయ్యండి



**దామరచర్ల అక్టోబర్ 29(మనం న్యూస్)** ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ జాతిపిత శ్రీ కేసీఆర్ గారు విచ్చేయుచున్న సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కాగలరని ప్రార్థన.

## ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకోవాలి



**వేములపల్లి అక్టోబర్ 29(మనం న్యూస్):** ప్రశాంత వాతావరణంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించు కోవాలని మిర్యాల గూడ రూరల్ సిఐ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలం లోని సమస్యాత్మక గ్రామాలైన శెట్టిపాలెం, సల్కునూర్, రావులపెంట, ఆమనగల్లు గ్రామాల్లో ఐటిబిటి సెక్షన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై డి.విజయ్ కుమార్, ఏఎస్ఐ నరసింహారావు,ప్రేమ్ సింగ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పారదర్శకంగా జరగాలి:సీఐ మహేష్

**చిట్యాల, అక్టోబర్ 29(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి సీఐ మహేష్, చిట్యాల ఎస్ఐ నవీన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో మరియు వెలిమినేడు, గుండ్రాం పల్లి, ఏపూర్ గ్రామాలలో పోలీస్ కవాత్ నిర్వహించారు. త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా, ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, ప్రజలకు సమాచారం అందిస్తూ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది.





# షెడ్యూల్డ్ క్యాస్ట్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కత్తుల మల్లేశం



**నల్లగొండ అక్టోబర్ 29 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా కత్తుల మల్లేశం ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని ఎన్నికలు నిర్వహించారు. రిటైర్డ్ ఐఎఎస్ సొల్లేటి ప్రభాకర్,బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి యాదగిరి సమక్షంలో ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి జైపాల్, కోశాధికారి సిహెచ్ చలపతి, ఉపాధ్యక్షులు కత్తుల యాదగిరి, మాతంగి వెంకటేశ్వర్లు, పోతం వెంకటేశ్వర్లు, పాలడుగు రవిరాజు, ఉప కార్యదర్శి బత్తుల ముత్యాలు, మహిళా కార్యదర్శి పేర్ల అరుంధతి, ఉప కార్యదర్శి చింత యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యూనియన్ నాయకులు కృషి చేయాలని సూచించారు. దళిత ఉద్యోగుల అభ్యున్నత కోసం పాటుపడుతూ సంఘ కార్యకలాపాలకు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం నూతన కమిటీని అభినందించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి, వామపక్ష లౌకిక శక్తులను బలపరచాలి



### –సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**చండూరు అక్టోబర్ 29 (మనం న్యూస్):** ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వామపక్షాలను మోసం చేసిందని, ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తులకుఓటు వేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సిపిఎం నాయ కులు కంచర్ల రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, నియోజకవర్గంలోదళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తల తప్ప అర్హులైన నిరుపే దలకు అందలేదనివారు ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల ముందు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలుఇస్తామని హామీ ఇచ్చి, ఇంతవరకు అమలు చేయలేదనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మునుగోడు ఉప ఎన్నికల్లోకమ్యూనిస్టుల మద్దతు లేకుం డా బిఆర్ఎస్ గెలిచేదా అని రాష్ట్ర ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు దాటిన అర్హులైన నిరుపేదలకు, కొత్తగా పెండ్లీలు అయినా పేదలకు ఇంతవరకు కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు కూడా ఇవ్వలేదని వారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని, హఠాత్తుగా కేవలం అధికార ప్రభుత్వం 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిమోగు దాల వెంకటేశం, చండూరు మండలస హాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం సీనియర్ నాయకులుచిట్టిమల్ల లింగయ్య,,కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం తెలంగాణ..!

## -కెసిఆర్ భీమా రైతులకు ధీమా..!
## -కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి..!
## -నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 29 (మనం న్యూస్):** అభివృద్ధి సంక్షేమంలో దేశానికి తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బి ఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 31 వ తారీకున మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేయటంలో, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కెసిఆర్ ముందున్నారన్నారు. ముఖ్యంగా రైతు బాంధవుడిగా రైతుల కోసం 24 గంటలు కరెంటు అందించిన ఘనత ఆయనదే అన్నారు. దేశానికి అన్నం పెట్టె రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కర్ణాటక లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలమైన కాంగ్రెస్ తెలంగాణలో మాయ మాటలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కెసిఆర్ భీమా రైతులకు ధీమాగా మారిందన్నారు. గడచిన పదేళ్లలో తన హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంక్షేమ పథకాల కోసం 2526 కోట్ల నిధులు, అభివృద్ధి పనుల కోసం 2970 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిర్యాలగూడలో ఎప్పటికీ తాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ పథకం తో పాటు 90 కోట్ల రూపాయలతో అడవిదేవులపల్లి వద్ద కృష్ణానది నుండి పైప్ లైన్ ద్వారా మిర్యాలగూడకు నీటిని తీసుకువచ్చేందుకు పనులు జరుగుతున్నాయి అన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కొందరు నాయకులు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, సొంతవార్డులో అభివృద్ధి చేయలేని వారు, నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయగలరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. టికెట్ కోసం గాంధీభవన్లో కుమ్ములాడుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఏం ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నిరాటంకంగా కొనసాగాలంటే తిరిగి బిఆర్ఎస్ ని గెలిపించాలని కోరారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని మరోసారి నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, ఆంగోత్ హాథీరాం, అన్న భీమోజు నాగార్జున చారి, మోసిన్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ చేరికలు



**నకిరేకల్, అక్టోబర్ 29,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నకిరేకల్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి లక్ష్మి నర్సయ్య, గంజి ఎల్లయ్య, పాపాని చంద్రయ్య, వనం నరేందర్, చిలుకూరి సుధాకర్, ముషం శ్రీనివాస్, రావిరాల దయాకర్ వారితో పాటు 500 మంది పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ... చిలుకూరి లక్ష్మినర్సయ్య చేరిక మా యొక్క కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలన్ని ఇచ్చింది అన్నారు. పద్మశాలి సోదరులకు నా అండదండలు ఎల్లప్పుడు ఉంటాయి అని అన్నారు. త్వరలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి తెలియజేయలి అని సూచించారు.కేసిఆర్ పథకాలకు 10 సంవత్సరాల వ్యారంటి అయిపోయింది అని విమర్శించారు.స్దానిక ఎమ్మెల్యే ఒక్క పెద్దమనిషి నకిరేకల్ లో ఇండ్లు కూలకోట్టుడు తప్ప, ఏమి అభివృద్ధి చేయలేదు అని, నవంబర్ 30 నాడు చెయ్యి గుర్తుకు ఓటు వేసి,కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



**దామరచర్ల అక్టోబర్ 29(మనం న్యూస్)** దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల స్కీమును విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ని అమలు చేస్తామని, కట్టుకున్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లుకి రూపాయలు ఐదు లక్షల సాయం చేస్తామని, ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, ప్రతి కుటుంబంలో మహిళలకు మహిళా జ్యోతి కింద రూపాయల 2500 ప్రతి నెలకు అందజేస్తామని, ఆరోగ్యశ్రీ కార్డు కింద ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఏ కార్పొరేట్ హాస్పిటల్లో చూపించుకున్నా కూడా సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని అందజేస్తామని, కౌలు రైతులకు రైతుబంధు కింద సంవత్సరానికి ఎకరానికి 16 వేల రూపాయలు అందజేస్తామని మరియు రైతుబంధు పథకం కింద సంవత్సరానికి ప్రతి ఎకరానికి 16వేల రూపాయలు అందజేస్తామని ప్రతి వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అధికారం లో తెచ్చే విధంగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగి ఓట్లు వేసే విధంగా తయారయ్యారని నమ్మకాన్ని వెలుగుచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము దాసు మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా దామరచర్ల మండల అధ్యక్షులు రూపవతు శివ చరణ్, వీరప్పగూడెం గ్రామ అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, ఎస్డి ఖాదర్, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెలు మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, సీతారాం రెడ్డి, రామయ్య, శ్రీను, శ్రీను, అహ్మద్ భాషా పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**వేములపల్లి అక్టోబర్ 19 (మనం న్యూస్ ):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని మొల్క పట్నం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26న గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు (32) శెట్టిపాలెం గ్రామ శివారులోని ఎక్స్ రోడ్డు వద్దఅద్దంకి నార్కట్పల్లి రహదారిని దాటుతుండగా మిర్యాలగూడ నుంచి నల్గొండ వైపు వెళ్తున్న ఆటో ఢీ కొట్టిందన్నారు. ఈ సంఘటనలో గాయపడిన రాంబాబు నల్గొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి ఆదివారం మృతి చెందారన్నారు.మృతిని చెల్లెలు ఎలుగు రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 29(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం రోజున ఏర్పాటు చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీలు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్ రెడ్డి, తాటికొండ సైదులు, జాల వెంకటేశ్వర్లు, ఎండీ అన్వర్, ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, చండూరు మండల నాయకులు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కోసం కేంద్ర బలగాల కవాతు



**దామరచర్ల అక్టోబర్ 19 (మనం న్యూస్):** దామరచర్ల ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు సిఐ సత్య నారాయణ, ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో దామరచర్ల మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలకు బరోస కల్పిస్తూ మండల కేంద్రంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మామిడి కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఇండియన్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ చెందిన కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులు శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు సృష్టించిన ప్రజలు వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగిరెడ్డి, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి ప్రచారం



**నల్గొండ -అక్టోబర్ 29 (మనం న్యూస్)** నల్గొండ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి ఆదివార ఓల్డ్ వీటి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అవన్నీ కూడా.. నిర్మాణ దశలో ఉన్నందున... అది పూర్తి కావాలన్నా, మరిన్ని కొత్త పనులు నల్గొండకు తేవాలన్న అది ఒక కేసీఆర్ తోనే సాధ్యం అవుతుందని... నల్లగొండ అభివృద్ధిని చూసి ఓట్లు వేయాల్సిందిగా.. మరోసారి కంచర్ల భూపాల్ రెడ్డి గారిని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, కేతిరెడ్డి కవిత, కత్తుల సంధ్య గాలి రాధిక, కంచర్ల విజయ రెడ్డి, సింగిరి కొండ మాధవి తదితరులు వెంట ఉన్నారు.

# ఏనుగు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలి:మేడి ప్రియదర్శిని



**చిట్యాల, అక్టోబర్ 29(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి మండలంలోని పోతానేని పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే శాసనసభ ఎన్నికలలో ఏనుగు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని, నిస్వార్థంగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేద, మధ్యతరగతి కుటుంబ కష్టాలను తీర్చడానికే తన అత్యున్నత ఉద్యోగాన్ని వదిలేసి ప్రజల సంక్షేమం కోసం బి ఎస్ పి పార్టీలో చేరి ప్రజాసేవ చేయడానికి వచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ నియోజకవర్గ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## కుర్మేడ్ సర్పంచ్ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్



**చింతపల్లి అక్టోబర్ 29 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు జటావత్ హరిలాల్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ నాయ కులు... పార్టీలోకి ఆహ్వానించి తనపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లతో తగిన గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ప్రజల కోసం తన జీవితాంతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మోసపూరితమైన మాయ మాటలు చెప్పి ప్రస్తుతం ధన బలంతో అహంకారంతో సమన్వయంతో కాకుండా ఏకపక్షంగా వివరించడం సరికాదన్నారు. ప్రజలే నా బలగం ప్రజల కోసం నిరంతరము అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరే అవకాశం ఉంటుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ సింగిల్ విం డో డైరెక్టర్ ఉప్పు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పు అనంతుల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు జంగయ్య, యువజన నాయకులు అభిలాష్, అనిల్ , సాయి, జాకీర్ , వెంకట్ రెడ్డి, టేకుల ముత్యాలు, అల్వాల జంగయ్య, కృష్ణయ్య, నాదిరి కుమార్, మహంకాళి నరేష్, ముద్దం శివ , తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాదే..!

## -నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 29 (మనం న్యూస్) :** మిర్యాల గూడ నియోజక వర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తనదేనని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు స్పష్టం చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో భాస్కరరావు మాట్లా డుతూ మిర్యాలగూడ పట్టణంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు మిర్యాలగూడలోనే ఇళ్ల స్థలాలు ఇస్తానని, మండలాల్లో పనిచేసే జర్నలిస్టులకు ఆయా మండలాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. తక్కువ స్థలాలు ఉంటే మల్టీప్లెక్స్ కట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. జర్నలిస్టులు ఆయా స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు మూడు లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. ఎన్నికల అనంతరం తగిన ప్రాధాన్యత ఇచ్చి జర్నలిస్టులకు సొంత ఇల్లు కట్టుకునేందుకు కృషి చేస్తామని వివరించారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**తిరుమలగిరి అక్టోబర్ 29 మనం న్యూస్.** తిరుమలగిరి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొన్నందున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ఆదివారం ఉదయం అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎన్ఎస్ఎ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఎంపీటీసీ జుమ్మిలాల్ నాయకులు ఉన్నారు.

# ధరణి తీసేస్తే ఆగమవుతాం



**- సునీత నా బిడ్డ**

**- 24 గంటల విద్యుతా ,నాలుగు గంటల విద్యుత్ కావాలా ప్రజలు తేల్చుకోవాలి**

**- దళారీలు పైరవీ కారుల ప్రభుత్వం కావాలా**

**-ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే ప్రభుత్వం కావాలా: కేసీఆర్**

**- సభ సక్సెస్ తో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 29 (మనం న్యూస్)** ఈమధ్య కాంగ్రెస్ వాళ్లు ధరణి తీసేయాలి అంటున్నారు ధరణిని తీసేస్తే ఆగమవుతాం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం ఆలేరులో జరిగిన ప్రజా సంగ్రామ సభలో ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నీటితో గంధ మల్ల బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశామని రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ రైతులకు అందిస్తున్నామని వ్యవసాయ స్థిరీకరణ తోనే నేడు రాష్ట్రంలో మూడు కోట్ల టన్నుల వడ్లు పండుతున్నాయని తెలంగాణ దేశానికి ధన్య భాండాగారంగా మారిందని అన్నారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని నరేంద్ర మోడీ సొంత రాష్ట్రంలో కూడా రైతులకు 24 గంటల కరెంటు ఇస్తలేరని ఆ ఘనత తెలంగాణకే దక్కుతుందని అన్నారు. ధరణి రాక ముందుకు వీఆర్వోలు తాసిల్దార్లు ఆర్డీవోలు సబ్ కలెక్టర్లు కలెక్టర్ల దగ్గరికి వెళ్లి రైతులు తమ సమస్యలను పరిష్కరించమని వెళితే చాలా సమయం పట్టేదని దానికి గాను ఎంతో కొంత ముట్ట చెప్పాల్సి వచ్చేదని నేడు ధరణి ఏర్పాటు చేయడంతో రైతుబంధు సకాలంలో పడుతుందని ధరణి తీసేస్తే రైతుబంధు రైతులకు ఎలా ఇస్తారని అన్నారు. గొంగిడి సునీత నా బిడ్డ నేను తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తున్న సమయంలో నా వెంటే ఉంటూ నేను ఏమి ఆదేశాలిస్తే అవి చేసేదని రెండుసార్లు ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆమెను ఆశీర్వదించాలని మూడవసారి కూడా గొంగిడి సునీతను ఆశీర్వదించాలని అన్నారు. గొంగిడి సునీతను ఆశీర్వదించకపోతే రైతులకు 24 గంటల కరెంటు రాదని రైతుబంధు రాదని అన్నారు. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించాలి ఆగమాగం అయి ఎవరో చెప్పిన మాటలకు నమ్మితే ఆగమైతారని అన్నారు.దళారీలు పైరవీకారులు ప్రభుత్వం కావాలా సుస్థిరంగా ప్రభుత్వం ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. గతంలో ఆలేరు నియోజకవర్గంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు అయ్యారని వాళ్ళ హయాంలో ఆలేరు నియోజకవర్గ ప్రజలు వలసలు వెళ్లేవారని పంటలు పండక జీవాలను కబేలాల తరలించే వారిని ఆలేరు నియోజకవర్గంలో ఎడారిగా మారిందని , గత ప్రభుత్వంలో యాసంగిలో 27 హెక్టార్లలో పంటలు పండిస్తే నేడు సునీత మహేందర్ రెడ్డి నాయకత్వంలో 2.16 లక్షల ఎకరాలలో పంటలు పండుతున్నాయని అన్నారు. నా బిడ్డ సునీత గొంతమ్మ కోరికలు ఏమి కోరడం లేదని నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగినటువంటి ఎలాంటి పని అయినా అంతకు రెట్టింపు నిధులు కేటాయించడం జరిగిందని బిడ్డ అంటే తండ్రికి ప్రేమే కదా అని అన్నారు. మసిపూసి మారేడు కాయ చేసేందుకు వివిధ పార్టీల నాయకులు వచ్చి ఏవేవో ప్రసంగాలు చేస్తారని వాటిని ప్రజలు నమ్మవద్దని ఆలేరు నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గొంగిడి సునీత మహేందర్రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ మొట్టమొదటి స్పీకర్ మధుసూదనా చారి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ,మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి , ఆల్ ద చైర్మన్ పిచ్చి రెడ్డి, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బూడిద బిక్షమయ్య గౌడ్ ,బీకూ నాయక్, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ,ప్రొఫెసర్ దినేష్ రెడ్డి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండల ఆర్ఎంపి పిఎంపీల సర్వసభ్య సమావేశం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎంపి అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ**



**చింతలపాలెం మండల అక్టోబర్ 29( మనం న్యూస్ ):-**సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మండల ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు చింత్రియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం జరిగినది ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజూర్నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన9 1/2 సంవత్సరాల కాలంలో 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ కూడా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులకు కనీసం గుర్తించలేదని కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ తరగతులు ప్రారంభించలేదని పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించలేదని తెలిపారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆర్ఎంపి పిఎంపీలు విశేష కృషి చేశారని కరోనా కష్టకాలంలో కూడా అనేకమంది పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సలహాలు జాగ్రత్తలు వివరిస్తూ అనేకమంది ఆర్ఎంపి పిఎంపీలు తమ అమూల్యమైన ప్రాణాలు కూడా కోల్పోయారని వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలంగాణ రాష్ట్రంలో కరోనా కాటుకు మరణించిన ఆర్ఎంపీ పీఎంపీ గ్రామీణ వైద్యులకు కనీసం ప్రభుత్వ సహాయం చేయలేదని ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల అప్పుడు ఆర్ఎంపి పిఎంపీలను పొగుడుతూ వారి సేవలు వినియోగించుకుంటూ మాయమాటలతో మభ్యపెడుతూ ఎన్నికలు అయిపోగానే కరివేపాకు లాగా పక్కకు తీసి పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ జరుగుతున్న పరిణామాలన్నింటినీ కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు గమనిస్తున్నారని సరైన సమయంలో వివేకంతో సరైన నిర్ణయం తీసుకుంటారని అన్నారు .అనంతరం మన్సూర్ అలీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రతులను బహిరంగంగా ప్రదర్శించి బిఆర్ఎస్ పార్టీలోజరిగిన పరిణామాలను ఆర్ఎంపి పిఎంపీలకు వివరించారు.నియోజకవర్గంలోని ఆర్ఎంపి పిఎంపీలు ఐకమత్యంతో ఉండి మాయ మాటలు ఎన్నికల హామీలు అస్సలు నమ్మవద్దని తమ న్యాయమైన హక్కులను సాధించుకోవటానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని అన్నారు . ప్రతి ఆర్.ఎం.పి పీఎంపీ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించాలని పరిధికి మించి వైద్యం చేయరాదని అన్నారు ప్రభుత్వం గుర్తించిన గుర్తించకపోయినా ప్రజలు ప్రజా దేవుళ్లే మనల్ని గుర్తిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ చెస్ట్ హాస్పిటల్, ఖమ్మం డాక్టర్ జి శ్యామ్ కుమార్ గారు అత్యవసర ప్రాణాపాయపరిస్థితుల్లో చేయవలసిన ప్రాథమిక వైద్య చికిత్సల గురించి వివరించినారు .ఈ సందర్భంగా షేక్ మన్సూర్ అలీని చింతలపాలెం మండల కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు .ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్ఎంపీ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రవిబాబు మునగాల మఠంపల్లి మండల ఆర్ఎంపీ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీశైలం ,శంషుద్దీన్ ,చింతలపాలెం ఆర్ఎంపి సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు , శ్రీనివాసరావు హసన్ లింగరాజు శ్రీను మంగయ్య అబ్దుల్ రహీం ఏడుకొండలు జబ్బార్ బ్రహ్మారెడ్డి శ్రీనివాస్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ఆర్ఎంపి పిఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

